ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
సోమవారం 26 మే 2025



వానాకాలం రేషన్ రెడీ



- మూడు నెలల బియ్యం కోటా పంపిణీకి నిర్ణయం
- కేంద్రం నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వానికి సన్నబియ్యం తిప్పలు
- జిల్లాలో రేషన్ లబ్ధిదారులు 5.35 లక్షల మంది



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

వర్షాకాలంలో సబ్సిడీ బియ్యం రవాణాకు ఇబ్బందులు ఎదురవుతుంటాయి. మారుమూల గ్రామాలకు బియ్యం చేరవేసే క్రమంలో బియ్యం తడిసిపోవడం, వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి ఇవ్వాలని అదేశాలు జారీ చేసింది. లబ్ధిదారులకు రేషన్ దుకాణం చుట్టూ తిరగకుండా మూడు నెలల రేషన్‌కోటా ఒకేసారి తీసుకునే వీలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మల్లగుల్లాలు పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఏప్రిల్ మాసంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులందరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మొదట్లో కొంత ఇబ్బంది ఏర్పడి నా సన్నబియ్యం బాగానే ఉన్నాయనే ప్రచారం జరిగింది. సన్నబియ్యం రావడంతో బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధర కూడా పడిపోయింది. రేషన్ బియ్యం అమ్మకాలు కూడా లేకుండా అక్రమాలకు చెక్ పడింది. ఇదంతా బాగానే ఉన్నా కేంద్ర ప్రభుత్వం మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించడంతో మూడు నెలల సన్నబియ్యం సమకూర్చడంపై చర్చ జరుగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సన్నబియ్యం పంపిణీతో 95 శాతానికి పైగానే రేషన్ బియ్యం తీసుకోవడం గమనార్హం. మూడు నెలల కోటా బియ్యం కూడా సక్రమంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నా తమ ఆర్థిక సమస్యలను అర్థం చేసుకొని అడ్వాన్స్‌గా కమీషన్ కూడా ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు కోరుతున్నారు.

మూడు నెలల రేషన్ కోటా ఇలా...

మండలం	లబ్ధిదారులు	బియ్యం(కిలోల్లో)
బోయినపల్లి	35,224	6,35,698
చందుర్తి	32,671	5,75,444
గంభీరావుపేట	44,049	7,96,665
ఇల్లంతకుంట	45,684	8,10,801
కోనరావుపేట	43,077	7,61,987
ముస్తాబాద్	45,382	8,21,029
రుద్రంగి	16,155	2,89,183
సిరిసిల్ల	85,726	17,60,795
తంగళ్లపల్లి	42,401	8,11,116
వీర్నపల్లి	14,055	2,55,335
వేములవాడ	60,249	10,64,136
వేములవాడ రూరల్	22,483	3,97,365
ఎల్లారెడ్డిపేట	48,764	8,80,232
మొత్తం	5,35,920	98,59,786

జిల్లాలో మూడు నెలల రేషన్ బియ్యం కోటా 98.59 లక్షల కిలోలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడునెలలకు సంబంధించిన సన్న రకం బియ్యం 98.59 లక్షల కిలోలు లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. జూన్, జూలై, ఆగస్టుకు సంబంధించిన రేషన్ కోటా అలాట్‌మెంట్ కూడా జరిగింది. రేషన్ బియ్యం ఒకేసారి రానున్న క్రమంలో డీలర్లు కూడా కోటా విడుదలకు సంబంధించి నిల్వ చేసేందుకు గోదాములు లేకపోవడంతో ప్రధాన గోదాము నుంచి అవసరం మేరకు బియ్యం పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 345 రేషన్ దుకాణాలు ఉండగా, 1,77,851 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో అంత్యోదయ కార్డులు 13,748, ఆహార భద్రత కార్డులు 1,63,900, అంత్యోదయ అన్నయోజన కార్డులు203 ఉన్నాయి. వీటి పరిధిలో లబ్ధిదారులు 5,35,920మంది ఉన్నారు. ఇందులో అంత్యోదయ లబ్ధిదారులు 37,389మంది, ఆహార భద్రత లబ్ధిదారులు 4,98,324 మంది, అంత్యోదయ అన్నయోజన లబ్ధిదారులు 207 మంది ఉన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

- సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి

సిరిసిల్ల రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా సీపీఐ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి కోరారు. సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్, సుందరయ్యనగర్, గణేష్ నగర్‌లలో ఆదివారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి నాలుగో మహాసభలను కార్మికులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి దేశంలో మహోజ్వలమైన ఉద్యమ, పోరాటాల చరిత్ర కలిగి ఉందన్నారు. దేశంలోని కాన్పూర్‌లో పురుడు పోసుకున్న సీపీఐకి దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో నూతనంగా ఆవిర్భవించిన సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాల్‌లో జూన్ 12,13వ తేదీల్లో జిల్లా నాలుగవ మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ప్రజలు, కార్మికులందరు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సోమనాగరాజు, గాజుల లింగం, రాయమల్లు, నల్ల మార్కండే యులు, మోర తిరుపతి, సుంకనపెల్లి శాంతక్క, కోడం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం



రేణుక ఎల్లమ్మను దర్శించుకుంటున్న భక్తులు

గంభీరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. వార్షికోత్సవంలో భాగంగా ఆలయ పూజారి సుధాకర్‌శర్మ పంతులు ఆధ్వర్యంలో స్వస్తి పుణ్యాహవచనం, అంకుర్పాణం, పంచామృతాభిషేకం, సహస్ర కుంకుమార్చాన, మంగళహారతులు తదితర కార్యక్రమాలను జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి, ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం వార్షికోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లమ్మతల్లి వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

చల్లగా చూడు పోచమ్మ తల్లీ..



పోచమ్మ ఆలయానికి బోనాలతో వెళుతున్న మహిళలు

కోనరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రతి ఇంటి నుంచి బోనంతో డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తమ పాడిపంటలు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకున్నారు.

శిక్షణలో నేర్చుకున్న విషయాలను అమలుచేయాలి

ఇల్లంతకుంట, మే 25 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలుచేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఐదు రోజులుగా కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. సమావేశంలో ఎమ్మార్పీలు సందీప్‌రెడ్డి, హరిందర్‌రెడ్డి, బ్రహ్మచారి, అరవింద్, రమేష్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుందరీకరణకు మోక్షమెప్పుడు..?

- ప్రమాదకరంగా మారిన నాంపల్లి చౌరస్తా



నాంపల్లిలో ప్రమాదకరంగా ఉన్న చౌరస్తా..

6

భక్తజన సంద్రం.. రాజన్న ఆలయం

- ఘనంగా మహాలింగార్చన - మొక్కులు చెల్లించుకున్న భక్తులు



భక్తులతో సందడిగా మారిన రాజన్న ఆలయ ప్రాంగణం

7

బీఆర్ఎస్ హయాంలోనే రుద్రంగి అభివృద్ధి..



రుద్రంగిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, మే 25 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే రుద్రంగి అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నాయకులు అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రుద్రంగి అభివృద్ధి జరగలేదని ప్రభుత్వ విప్ అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రోడ్డు వెడల్పు పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్, డంపింగ్ యార్డు, శ్మశానవాటిక, రైతు వేదిక, కస్తూర్బా గాంధీ పాఠశాల, బండమీద బడి, హెల్త్‌సబ్ సెంటర్లు, దసరానాయక్ తండా రోడ్డు, ఇలా చెప్పుకుంటూ పోతే బీఆర్ఎస్ హయాంలో రుద్రంగి ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. స్థలంలేక డబుల్ బెడ్‌రూంలు నిర్మించలేక పోయామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపమహేష్, మాజీ ఎంపీటీసీ మంచె లావణ్య రాజేశం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చెప్యాల గణేష్, బీఆర్ఎస్ నాయకులు దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, దయ్యాల పెద్దులు, సింగారపు గంగరాజం, సింగారపు గంగాధర్, గొళ్ళెం నర్సింగ్, గనికంటి కొండయ్య, ఉప్పులుటి గణేష్, నాగులాపల్లి రవి, ఆకుల గంగాధర్, కాదాసు లక్ష్మణ్, కొడగంటి శ్యామ్, ద్యావల సత్తయ్య, చిట్టాపురం నర్సయ్య, అల్లూరి గంగారెడ్డి, ఊరడి రవి, జోగినిపెల్లి గంగాధర్, పల్లి మల్లయ్య, దయ్యాల నర్సయ్య పాల్గొన్నారు.

నెలకోసారి వచ్చే కేటీఆర్‌కు ప్రొటోకాల్ ఎందుకు?

- యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు

తంగళ్లపల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): నెలకొకసారి నియోజకవర్గానికి వచ్చే కేటీఆర్‌కు ప్రొటోకాల్ ఎందుకని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు ప్రశ్నించారు. ఆదివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు కేటీఆర్ గెలిపించింది ప్రజా సమస్యలు తీర్చడానికా? విదేశీ టూర్లు పోవడానికా ప్రజల్లో ఉండని నాయకుడికి ప్రొటోకాల్ ఎందుకు అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవక పోయిన అధికార పార్టీ నేతగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలే తన ప్రొటోకాల్‌గా పనిచేస్తున్న వ్యక్తి కేకే మహేందర్‌రెడ్డి అని అభివర్ణించారు. కేటీఆర్ ఎమ్మెల్యేగా తన బాధ్యత మరిచిపోవడంతోనే ప్రజల పట్ల తనకున్న బాధ్యతను కేకే నిర్వర్తిస్తున్నాడని అన్నారు. ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని పార్టీ నేతలు బర్త్‌డే పార్టీలకు, విందు పార్టీలకు ఉపయోగించుకుంటున్న వారు ప్రొటోకాల్ గురించి మాట్లాడేదని మీరా నాయకులా అని ఎద్దేవా ఏశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉంటున్న కేకే మహేందర్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతుంటే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రొటోకాల్ గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ బీఆర్ఎస్ నాయకులకు అడ్డాగా మారిందని బర్త్ డే పార్టీలకు, విందులకు నిలయంగా మారిందని విమర్శించారు. ఏ ప్రొటోకాల్ ప్రకారం బీఆర్ఎస్ నాయకులు క్యాంప్ కార్యాలయంలో విందులు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో పెట్టకపోవడం బాధాకరం అని.. ప్రొటోకాల్ గురించి మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఈ విషయంలో ప్రొటోకాల్ గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టకపోతే కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి ఫొటో పెట్టడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సాయిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు గడ్డం మధుకర్, వినోద్, శ్రీనివాస్, అనిల్, దేవదాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

'మన్‌కీ బాత్'ను వీక్షించిన బీజేపీ నాయకులు



ప్రధాని ప్రసంగాన్ని వీక్షిస్తున్న నాయకులు

కోనరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మరిమడ్లలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ఎపిసోడ్ 122 కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ ప్రసంగంలో సిందూర్ దేశ ప్రజల మన్నన పొందిందని అన్నారు. పుట్టిన పిల్లలకు సింధూర్ అనే పేరు పెట్టుకుంటున్నారని ప్రసంగంలో వినిపించారు. దేశ ప్రజలు కుటీర పరిశ్రమల నుంచి భారీ పరిశ్రమల వరకు అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిరియాల బాలాజీ, సుధాకర్, గంగయ్య, విజయ్, సురేష్, మధు, శ్రీకాంత్, అఖిల్ తదితరులు ఉన్నారు.

సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

- త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - సిరిసిల్లలో 764 మందికి ఉత్తర్వు పత్రాలు



సిరిసిల్లలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల, మే 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే సహాయాన్ని పొంది తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని,ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని, ఎక్కడా పైరవీ చేయాల్సిన అవసరం లేదని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు. ఆదివారం సిరిసిల్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండో విడత కింద 764 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడాతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన వారంతా త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇంటిస్థలం, భూమిపత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్లలో 764 మందిని పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వుపత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నాలుగు దశలలో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, 400చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.లక్ష, గోడలు నిర్మిస్తే రూ.లక్ష స్లాబ్ నిర్మించిన తరువాత రూ.2లక్షలు ,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో రూ లక్ష లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు.

పత్రాలు ఇవ్వడం సంతోషం..

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణికి ప్రజలు వచ్చి తమకు ఇండ్లు ఇప్పించాలని కోరేవారని కలెక్టర్ గుర్తు చేశారు. అలాంటి పేదలకు ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు.

ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం..

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇసుక అందుబాటులో పెడతామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం సంబంధిత వార్డ్ ఆఫీసర్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని సూచించారు. నిరుపేదలకు పెట్టుబడి లేనిపక్షంలో మెప్మా నుంచి రుణం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూపారెడ్డి, హౌసింగ్ పీడీ శంకర్, డీఆర్డీఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ వాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముచ్చర్లకు ఆర్టీసీ బస్ ప్రారంభం



ముచ్చర్లలో ఆర్టీసీ బస్‌ను ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

గంభీరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి ఆదివారం బస్ ప్రారంభమైంది. గ్రామానికి బస్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సిరిసిల్ల ఆర్టీసీ బస్ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్ తిరిగి ప్రారంభానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కృషి చేశారు. బస్ ప్రారంభానికి కృషి చేసిన మంత్రి ప్రభాకర్‌గౌడ్‌కు, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు రాజం, పోషయ్య, రాజు, మల్లయ్య, రమేష్, నర్సింలు, సుధాకర్‌రెడ్డి, నర్సయ్య, శంకర్ ఉన్నారు.

ఉద్యోగం రాదనే బెంగతో యువకుడి ఆత్మహత్య



సంపత్ (ఫైల్)

గంభీరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం రాదనే బెంగతో బీటెక్ చదివిన ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్ప డిన ఘటన రాజన్నసిరిసిల్లజిల్లా గంభీరావు పేటలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన గుడికాడి సంపత్ (23) రెండేళ్లక్రితం బీటెక్ పూర్తిచేశాడు. రెండే ళ్లుగా ఆయా కంపెనీలు చుట్టూ ఉద్యోగం కోసం తిరుగుతున్నాడు. చాలా ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు. అయినా సంపత్ ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ఉద్యోగం రాదనే బెంగ సంపత్‌ను వెంటాడింది. ఉద్యోగ ప్రయత్నంలో తాను ఓడిపోతున్నాననే మానసిక బాధను తల్లిదండ్రులతో చెప్పుకునేవాడు. ఆదివారం ఇంట్లో వాళ్లు ఓ శుభకార్యానికి వెళ్లగా సంపత్ తమ వ్యవసాయ పొలం వద్ద షెడ్డులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రేమానందం తెలిపారు. మృతుడికి తండ్రి శ్రీనివాస్, తల్లి సత్తవ్వ, చెల్లె తేజ ఉన్నారు.

రెండు కార్లు ఢీ.. ఇద్దరికి స్వల్పగాయాలు



ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

చందుర్తి మే 25 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండల కేంద్రంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్థుల పోలీసుల కథనం ప్రకారం కథలాపూర్ మండలంకు చెందిన కర్క రాజేష్ అనే వ్యక్తి వేములవాడ వైపు వెళ్తుండగా, నిజామాబాద్‌కు చెందిన రాహుల్ అనేవ్యక్తి వేములవాడ రాజన్న దర్శనం చేసుకొని వెళ్తుండగా చందుర్తిలో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ సంఘటనలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో చందుర్తి ఎస్ఐ అంజయ్య వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై విచారణ చేపట్టమని ఎస్ఐ పేర్కొన్నారు.

ఓదెల మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



ఆలయ సమీపంలోని చెట్ల కింద భక్తులు

ఓదెల, మే 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి క్షేత్రంలో ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి సందడి చేశారు. రోహిణి కార్తె ప్రవేశించిన సందర్భంగా వివిధ జిల్లాలు, మండలాల నుంచి రైతులతో పాటు వివిధ వర్గాలకు చెందిన భక్తులు తరలివచ్చి ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించారు. కోడె మొక్కులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన భక్తులు, బోనాలతో మల్లన్నకు మొక్కులు సమర్పించారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జునస్వామికి మొక్కులు సమర్పించిన తరువాత బంగారు పోచమ్మ , మదన పోచమ్మకు మొక్కులను సమర్పించారు.

ముడుపుల సొమ్ము లెక్కింపు

మల్యాల, మే 25 (ఆంధ్రజ్యోతి): కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు సమర్పించిన ముడుపులలో కొన్నింటిని ఆదివారం దేవస్థానం అధికారులు విప్పి అందులోని సొమ్ములను లెక్కించారు. ఇందులో రూ.85,094 నగదు లభించింది. కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్‌రావు, పర్యవేక్షణ అధికారిరాజమౌళి, సుపరింటెండెంట్లు చంద్రశేఖర్, హరిహరనాథ్, సిబ్బంది,శ్రీవల్లి సేవాసమితిసభ్యులు పాల్గొన్నారు.

భక్తుడికి సెల్‌ఫోన్ అప్పగించిన ఈవో

ధర్మపురి, మే 25 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో తొగుట లక్ష్మణాచారి అనే ఒక భక్తుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆదివారం ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు అప్పగించాడు. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన లక్ష్మణాచారి ఉదయం స్వామి దర్శనం కోసం వచ్చాడు. ఆ సమయంలో అతను తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఆలయ సెక్యూరిటీ సిబ్బంది బీరయ్యకు సెల్‌ఫోన్ దొరకగా వెంటనే ఆయన ఈవో శ్రీనివాస్‌కు అప్పగించాడు. ఆయన మైక్ ద్వారా అనౌన్స్ మెంట్ చేయించగా ఫోన్ పోగొట్టుకున్న భక్తుడు లక్ష్మణాచారి వచ్చి ఈవో చేతుల మీదుగా తీసుకున్నాడు.



డిగ్రీలో కొత్త కోర్సు

బైపీసీ విద్యార్థులకు బీఎస్సీ హెల్త్ కేర్ మేనేజ్మెంట్

- దోస్త్ విధానంలో ప్రవేశాల ప్రక్రియ
- తృతీయ సంవత్సరంలో భృతి

గణేశ్‌నగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): వైద్యరం గంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు పెరుగు తున్నాయి. కొన్ని విభాగాల్లో నైపుణ్యం కలిగిన వారి కొరత వేధిస్తోంది. వాటిని అధిగమించి యువత త్వ రగా స్థిరపడేందుకు బీఎస్సీ హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కోర్సును ప్రభు త్వం ప్రవేశ పెట్టింది. దోస్త్ విధానంలో ప్రవేశాల ప్రక్రి య కొనసా గుతోంది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్రిస్ (సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్) విభాగం ఈ కోర్సును రూపొందించింది.

● ఉద్యోగ అవకాశాలు

మూడేళ్ల కోర్సు పూర్త వగానే విద్యార్థుల నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగావకాశాలు ఉంటాయి. హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటర్, హాస్పిటల్ మేనేజర్, హెల్త్ ఇన్సూరెన్సు అనలిస్టు, మెడికల్ ఆఫీస్ మేనేజర్,



పబ్లిక్ హెల్త్ ప్రోగ్రాం మేనేజర్, హెల్త్ డాటా అనలిస్టు, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్, హెల్త్ కేర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యో గాలు లభిస్తాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య బీమా, మెడికల్ టూరిజం కంపెనీలు, క్లినికల్ పరిశోధనా సంస్థలు, వైద్యా రోగ్య శాఖ, హెల్త్ టెక్ స్టార్టప్స్ విభాగాల్లో స్థిరపడవచ్చు. నైపుణ్యం ఉన్న వారికి అమెరికా, కెనడా, యూఏఈ, ఆస్ట్రేలియా, యూకే దేశాల్లో అవకాశాలు ఉన్నాయి. ఆసక్తి ఉంటే ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్మెంట్, ఎంపీహెచ్ (మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్), ఎమ్మెస్సీ (హెల్త్ అడ్మినిస్ట్రేషన్), పీజీ డిప్లొమా- క్లినికల్ రీసెర్చ్, హెల్త్ ఎకనామిక్స్ కోర్సులు చదువుకోవచ్చు.

● కోర్సులో అంశాలు

ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య రక్షణ సంస్థలు, ఆసుపత్రి పాలనా విభాగం, ఆర్థిక నిర్వహణ, వైద్య నైతిక విలువలు, ఆరోగ్య సమాచార వ్యవస్థ, నాణ్యతా ప్రమాణాలు, ప్రజా రోగ్య వ్యాధుల నియంత్రణ వ్యవస్థ తదితర అంశాలు కోర్సులో పొందుపర్చారు. రెండేళ్లు కళాశాలలో చదువు కోవాలి. అధ్యాపకులతో పాటు ఆయా రంగాల నిపుణులను ఆహ్వానించి తర గతులు బోధిస్తారు. మూడో సంవ త్సరం విద్యార్థులు అప్రెంటిస్ షిప్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రుల్లో విద్యార్థులు చేరాల్సి ఉంది. విద్యా ర్థులకు ప్రతి నెలా తొమ్మిది వేల రూపాయల భృతి చెల్లిస్తారు. ప్రభుత్వం, విద్యార్థులు పని చేసే సంస్థ 50 శాతం చొప్పున చెల్లిస్తాయి.

విద్యార్థులకు చక్కటి అవకాశం

- ప్రొఫెసర్ డి వరలక్ష్మి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



వైద్య రంగంలో కొన సాగాలని, త్వరగా స్థిరపడాలని ఆశించే వారికి ఈ కోర్సు చక్కటి అవకాశం. మా కళాశాలలో హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి బైఠాయింపు

జ్యోతినగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): రామగుండం కార్పొరేషన్ 5వడివిజన్ పరిధిలోని నర్రశాలపల్లిలో ఆదివారం ప్రియుడి ఇంటిఎదుట ప్రియురాలు(26) బైఠాయించింది. గ్రామానికి చెందిన యువతి, అదే కాలనీకిచెందిన బంధువైన యువకుడు ప్రేమించుకున్నారు. అయితే ఆ యువతి తల్లిదండ్రులు వారిప్రేమను అంగీకరించకుండా మంచిర్యాలజిల్లాకు చెందిన వేరే యువకుడితో మూడేళ్లక్రితం పెళ్లిచేశారు. పెళ్లితరువాత కూడా ఆయువతి ప్రియుడితో ప్రేమ కొనసాగించింది. ఈ క్రమంలో ఆ యువతి ఒకపాపకు జన్మనిచ్చింది. అయినా వారిద్దరి మధ్య బంధం కొనసాగుతూనే ఉంది. మూడునెలల క్రితం భర్తను విడిచిప్రియుడితో వెళ్లిపోయింది. మంచిర్యాలలోనే ఒక ఇళ్లు అద్దెకు తీసుకొని కాపురం పెట్టారు. ఈనేపథ్యంలో తమ కూతురు కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసునమోదైంది. తరువాత దర్యాప్తులో ఆ యువతి జాడ తెలుసుకొన్న ఎన్టీపీసీ పోలీసులు ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రేమించిన యువకుడినే పెళ్లి చేసుకుంటానని ఆమె తల్లిదండ్రులకు స్పష్టం చేసింది. తల్లిదండ్రులు కులపెద్దల సమక్షంలో పంచాయతీపెట్టారు. ప్రియురాలు భర్తకువిడాకులిస్తే పెళ్లి చేసుకుంటానని ప్రియుడుతెలిపాడు. ప్రియుడి మాటలు నమ్మిన ఆమె విడాకులు తీసుకుంది. అయితే విడాకులు తీసుకున్న తరవాత ఆ యువతితో పెళ్లి చేసుకునేందుకు ప్రియుడు నిరాకరించాడు. దీంతో ఆమె తాడోపేడో తేల్చుకునేందుకు ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించి నిరసనకుదిగింది. దీంతో ప్రియుడు, తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. ఎన్టీపీసీ ఎస్ఐ-2 మానస ఆ ఇంటివద్దకు చేరుకొని యువతికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పూర్తివివరాలతో ఫిర్యాదు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, న్యాయంజరిగేలా చూస్తామని ఎస్ఐ హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో ఆ యువతి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

మట్టి కోసమా? గుప్త నిధుల కోసమా?

● తాపాల నర్సింహస్వామి గుట్ట చుట్టూ తవ్వకాలు



గుట్ట వద్ద ఎక్స్‌కావేటర్‌తో తవ్వకాలు

తిమ్మాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణ కాలనీ శివారులో దిగువమానేరు జలాశయంలో ఉన్న శ్రీతాపాల నర్సింహస్వామి గుట్ట చుట్టూ కొందరు ఆదివారం మట్టి తవ్వకాలు జరిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తాపాల నర్సింహస్వామి గుట్టచుట్టూ ఆదివారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఎక్స్‌కావేటర్‌తో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. ఇది గమనించిన రైతులు గ్రామస్థులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్థులు తవ్వకాలు జరిపే ప్రదేశానికి వెళ్లి ఎందుకు తవ్వుతు న్నారు అని ప్రశ్నించారు. దీంతో వారు పొంతన లేని సమాధానం చెబుతూ గొడవకుదిగారు. తమకు ఇరిగేషన్‌శాఖ అధికారుల అనుమతులు ఉన్నాయని గ్రామస్థులపై ఎదురుదాడికి దిగారు. దీంతో గ్రామస్థులు సంబంధిత అధికారులను అడిగారు. అధికారులు తాము ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని చెప్పడంతో గ్రామస్థులు వారిని నిలదీశారు. దీంతో వారు సమాధానం చెప్పలేక అక్కడినుంచి వెళ్లిపోయారు. ఇంతకీ దేనికోసం తవ్వకాలు జరిపారో విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక పోటీలకు స్పందన



హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీలకు విశేష స్పందన లభించింది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150మంది క్రీడాకారులు హాజరయ్యారు. జిల్లాహ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఎంపికైన జట్లు జూన్ 4, 5, 6 తేదీల్లో నల్గొండ జిల్లా నకిరేకల్‌లో జరిగే 47వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని అధ్యక్షకార్యదర్శులు తెలిపారు. సంఘం సంయుక్తకార్యదర్శి నమిలకొండ ప్రభాకర్, హ్యాండ్‌బాల్ కోచ్‌మూల వెంకటేష్, దాసరిమల్లేశ్, పెద్దపల్లి సురేందర్, సిరిసిల్ల కృష్ణహరి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, తిరుమలేష్, శ్రీకాంత్, విజయ్, సూర్య, అమర్‌రాజ, సాయి, శివాజీ పాల్గొన్నారు.

అదుపు తప్పి కెమికల్ ట్యాంకర్ బోల్తా

సుల్తానాబాద్, మే 25: (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్‌లోని సుగ్లాంపల్లి వద్ద రాజీవ్ రహదారిపై ఓ కెమికల్ ట్యాంకర్ బోల్తా పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి నుంచి రామగుండం బయలు దేరిన కెమికల్ ట్యాంకర్ సుగ్లాంపల్లి వద్ద ఆదివారం తెల్లవారుఝామున రాజీవ్ రహదారి పక్కన బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను సమీపప్రాంత యువకులు బయటకు తీశారు. నిద్రమత్తులో ప్రమాదం జరిగిఉంటుందని భావిస్తున్నారు. డ్రైవర్‌స్వల్పగాయాలతో బయటపడ్డారు.



సుగ్లాంపల్లి వద్ద బోల్తా పడ్డ ట్యాంకర్

వర్షానికి కూలిన ఇళ్లు

ధర్మపురి, మే 25 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో మూడు రోజుల నుంచి కురిసిన వర్షానికి ఓరుగంటి లక్ష్మి, ఆశయ్య, మంత్రి భూమక్క ఇళ్లపైకప్పు కూలిపోయాయి. కాంగ్రెస్‌పార్టీ మండల అధికారప్రతినిధి, న్యాయవాదిజాజాల రమేష్,మాజీ ఎంపీటీసీ రెడ్డవేని సత్యంకలిసి కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి ప్రభుత్వ పరంగా వచ్చే సాయం అందించే విధంగా కృషి చేస్తానని బాధితులకు తెలిపారు.

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

మానకొండూర్, మే 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన పప్పు ఆంజనేయులు (23) అనే యువకుడు ఆదివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్థులు తెలిపారు. స్థానిక గుట్ట వద్ద గల చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతికి గల కారాణాలు తెలియాల్సి ఉంది.

ధాన్యం రాశులను ధ్వంసం చేసిన అడవి పందులు

చందుర్తి, మే 25 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా అడవిపందులు ధ్వంసం చేశాయి. మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన రైతు ఆలూరి లక్ష్మణ్‌రావుకు చెందిన ధాన్యం రాశులను శనివారం రాత్రి అడవి పందులు చెల్లా చెదురు చేశాయి. గ్రామానికి సమీపన అటవీ ప్రాంతం విస్తరించి ఉండటంతో అడవి పందులు,కోతులు, తదితర వన్య ప్రాణులు సరిహద్దు గ్రామాల్లోని పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి నెలలు దాటినా కొనుగోళ్లు లేక నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సుందరీకరణకు మోక్షమెప్పుడు..?

- ప్రమాదకరంగా మారిన నాంపల్లి చౌరస్తా
- రోడ్డు వెడల్పు చేయాలంటున్న వాహనదారులు
- కూడలిని అందంగా తీర్చిదిద్దాలని డిమాండ్



నాంపల్లి గ్రామపంచాయతీ చౌరస్తా

వేములవాడ టౌన్, మే 25 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ మున్సిపల్‌లో విలీనమైన నాంపల్లి గ్రామ కూడలి సుందరీకరణకు నోచుకోవడం లేదు. గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ఇరుకైన రోడ్డును డబుల్ చేసి కాస్త పొడిగించారు. మున్సిపల్‌లో విలీనమై ఏళ్లు గడుస్తున్నా నాంపల్లి గ్రామం కూడలి సుందరీకరణకు నోచుకోకపోవడంతో స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ పట్టణంలోని పధాన కూడళ్లను సుందరీకరించిన నాంపల్లి కూడలి పైన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించారు. దీంతో నాంపల్లి గ్రామ కూడలిని సుందరీకరించాలనే డిమాండ్ వినబడుతోంది. వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు నిత్యం వేల సంఖ్యలో తరలివస్తుంటాన్నారు.

వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి గ్రామం నుంచి ప్రారంభమ వుతున్న సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్, బొజ్జపల్లికి వెళ్లే నాలుగు రోడ్ల కూడలి కావ డంతో భక్తులు, స్థానిక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తిప్పాపూర్ నుంచి నాంపల్లి పోచమ్మ ఆలయం వరకు రెండు వరుసల రోడ్డు పూర్తి అయినప్పటికి పోచమ్మ ఆలయం నుంచి నాంపల్లి చౌరస్తా వరకు రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. పోచమ్మ ఆలయం నుంచి నాంపల్లి చౌరస్తా వరకు రెండు వరుసల రోడ్డును చేస్తే వాహనదారులకు అనుకూలంగా ఉంటుందని భక్తులు, వాహనదారులు కోరుతున్నారు. నాంపల్లి గుట్టపైన కొలువుదీరిన లక్ష్మీనృసింహస్వామిని దృష్టిలో పెట్టుకుని కూడలి అభివృద్ధి పనులు చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

రెండు వరుసల రోడ్డును ఏర్పాటు చేయాలి..

- పండుగు శంకర్, సంకెపల్లి, వాహనదారుడు



తిప్పాపూర్ నుంచి నాంపల్లి వరకు రెండు వరుసల రోడ్డు పూర్తిచేసి పోచమ్మ ఆలయం నుంచి నాంపల్లి గ్రామపంచాయతీ వరకు నిలిపివేశారు. నాంపల్లి గ్రామంలో మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయి. నిత్యం వేల మంది భక్తులు ఆలయానికి వస్తుంటారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో రాత్రి వేళలో ఇబ్బందులు అవుతున్నాయి. నాంపల్లి గ్రామంలో సైతం రెండు వరుసల రోడ్డును ఏర్పాటు చేసి భక్తులకు, స్థానిక గ్రామల వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కూడలిని తీర్చిదిద్దాలి..

- బొల్లు తిరుపతి, నాంపల్లి గ్రామస్థుడు



నిత్యం రాజన్న ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు స్వాగతం పలికే నాంపల్లి గ్రామపంచాయతీ వద్దగల కమాన్ చౌరస్తా రూట్‌లు సరిగా లేక వాహనదారులకు ఇబ్బందిగా మారింది. పట్టణంలోని చౌరస్తాలను అందంగా తీర్చిదిద్దినట్లుగా నాంపల్లి చౌరస్తాను ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

29 క్వింటాళ్ల రేషన్ సన్న బియ్యం పట్టివేత



అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం

మంథని, మే 25 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో అక్రమంగా నిల్వచేస్తున్న 29.20 క్వింటాళ్ల రేషన్‌సన్న బియ్యాన్ని పెద్దపల్లిజిల్లా మంథని పట్టణ శివారులో సివిల్ సప్లయిస్ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. మంథని ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం మంథని పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ సమీపంలో ఉన్న రేకుల షెడ్‌లో పీడీఎస్ సన్నబియ్యాన్ని అక్రమంగా నిల్వచేయటానికి టీఎస్02యూడీ1387 అనే నంబర్ గల వాహనంలో తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న సివిల్ సప్లయిస్ అధికారులు అక్కడి వెళ్లగా వాహన డ్రైవర్ పరారయ్యాడు. బియ్యం బస్తాలతో ఉన్న వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలిస్తుండగా నల్లవెల్లి సది అనే వ్యక్తి అడ్డుపడి అధికారు లను దూషించాడు. నల్లవెల్లి సదితోపాటు వాహనం యజమాని ఆరె సంజీవ్, డ్రైవర్ రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుకున్న బియ్యం విలువ రూ. 1.78 లక్షలు ఉంటుంది.

ప్రశాంతంగా డీఈఈ సెట్



అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలిస్తున్న సిబ్బంది

రామగిరి, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన డీఈఈసెట్ ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షలో 137 మందికి గానూ 100 మంది హాజరు కాగా 37 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 144 మందికి గాను 103 మంది హాజరు కాగా 41 మంది గైర్హాజరయ్యారని ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వచ్చేనెల 8 వరకు శుభ ముహూర్తాలు

- జూలై 25 వరకు లేవు
- తిరిగి శ్రావణమాసంలోనే శుభకార్యాలు
- 28తో ముగియనున్న వాస్తు కర్తరి

కరీంనగర్ కల్చరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): శుభ ముహూర్తాలకు కొద్దిరోజులే మిగిలిఉంది. వివాహాది శుభకార్యాలకు జూన్ 8వతేదీ వరకే ముహూర్తాలు ఉన్నాయి. ఈ స్వల్పకాల వ్యవధిలోనే వేలాది సంఖ్యలో శుభకార్యాలు జరుగనున్నాయి. దీంతో పెళ్లి మండపాలు, పురోహితులు, భాజా భజంత్రీలు, ఈవెంట్స్ నిర్వాహకులు, వంటవారు, పూలు, అలంకరణలు, దుస్తులు, కిరాణం వంటి వివిధ షాపుల వారికి గిరాకీ పెరగనుంది. జూన్ 9వ తేదీ నుంచి గురు మౌఢ్యంతో జ్యేష్ఠ మాసం అనగా జూన్‌లో ముహూర్తాలు లేవు. ఆ తర్వాత జూన్ 26వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఆషాడమాసం కారణంగా ముహూర్తాలు లేవు. జూలై 27వ తేదీ నుంచి ఆగస్టు 14వ తేదీవరకు శ్రావణమాసంలో తిరిగి ముహూర్తాలున్నాయి. ఆగస్టు 24వతేదీ నుంచి భాద్రపదమాసం, సెప్టెంబరు 22వ తేదీ నుంచి ఆశ్వయుజమాసం కారణంగా అక్టోబరు 21వతేదీ వరకు ముహూర్తాల కరువు ఏర్పడనుంది. అక్టోబరు 24వ తేదీ నుంచి తిరిగి ముహూర్తాలు కొనసాగనున్నాయి. మరోవైపు ఈ నెల 28వ తేదీన వాస్తు కర్తరి సమాప్తం కానుంది. దీంతో గృహ ప్రవేశాలు, బావులతవ్వకం, బోర్లు వేయడం, కట్టె పనులకు జూన్8 వరకు అనుకూలం.

మిషన్‌భగీరథ పైపులైన్ లీకేజీ


ఎగిసి పడుతున్న మిషన్‌భగీరథ నీరు

ఎలిగేడు, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ధూళికట్టకు వెళ్లే ఆర్ అండ్‌బీరోడ్డుకు ఆనుకొని ఉన్న మిషన్ భగీరథ మెయిన్‌పైపులైన్ లీకేజీ కావడంతో తాగునీరు వృథాగా పోతోంది. అయినా పట్టించుకునేవారు కరువయ్యారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి లీకేజీపై గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నం చేయగా వారు అందుబాటులో లేరు.

పుష్కరాల్లో ఏర్పాట్ల పరిశీలన

భగత్‌నగర్, మే 25 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లిజిల్లా కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కారాల్లో బస్ స్టేషన్ వద్ద ఏర్పాట్లను ఆర్టీసీ కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు, వరంగల్ రీజనల్ మేనేజర్ విజయభాను ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా బస్ స్టేషన్‌లో భక్తుల రద్దీని పర్యవేక్షించారు. భక్తులు గమ్యస్థానాలకు చేరుకోవడంలో అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

భక్తజన ప్రభంజనం

పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

- కిక్కిరిసిన కాళేశ్వర ముక్తీశ్వరాలయం
- 11వ రోజు 3.50 లక్షల మంది పుణ్యస్నానాలు

కాళేశ్వరం, మే 25 (ఆంధ్రజ్యోతి): పుష్కర స్నానాలతో భక్తులు పులకించి పోతున్నారు. కనీవినీ ఎరగని రీతిలో అంచనాలకు మించి సరస్వతి పుష్కరాలకు భక్తులు బారులు తీరారు. ఆదివారం 11వ రోజు పుణ్యసానాలు ఆచరించడానికి వచ్చిన భక్తజన సందోహంతో కాళేశ్వర క్షేత్రం కళకళలాడింది. స్నానమాచరించే ఘాట్లతో పాటు ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్ సమస్య యథావిధిగానే పునరావృతమైంది. నియంత్రణ చర్యలు చేపట్టడంలో పోలీసుశాఖ వైఫల్యాన్ని చవిచూడాల్సి వచ్చింది. వాహనాల అస్తవ్యస్తంతో పాటు భక్తుల ఇక్కట్లను తెలుసుకున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అధికార యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా జిల్లా పోలీ్‌ఎబాస్‌పై మంత్రి మండిపడి వారి వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. సుమారు 3.50 లక్షల మంది భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేశారు.


కాళేశ్వరం, ముక్తీశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

నేడు చివరి ఘట్టం

సరస్వతి పుష్కరాల చివరి ఘట్టం సోమవారంతో ముగియనుంది. ఈనెల 15వ తేదీన ప్రారంభమైన పుష్కరాలు 26వ తేదీతో 12 రోజులతో పరిసమాప్తి కానుంది. చివరి రోజు శివయ్యకు అత్యంత ప్రీతికరమైన రోజు సోమవారం కావడంతో భక్తులు మరింత భారీగా తరలి వచ్చే అవకాశాలున్నట్లు అధికార యంత్రాంగం భావిస్తోంది. ఆదివారమే చాలా మంది కాళేశ్వర క్షేత్రానికి చేరుకున్నారు. ఇక్కడ బస చేసి సోమవారం దర్శించుకునేలా కార్యాచరణ రూపొందించుకున్నట్లు తెలుస్తోంది.



ట్రాఫిక్ సమస్య తీవ్రం

పుష్కరాలకు వచ్చి వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా తలెత్తింది. మహదేవపూర్ నుంచి కాళేశ్వరం వరకు దాదాపు15 కిలోమీటర్ల నిడివిలో ట్రాఫిక్ జామ్ అయింది. అధికారులు ఆలస్యంగా తేరుకొని ఔట్ గోయింగ్ బస్సులు, కార్లను పూస్కుపల్లి మీదుగా మళ్లించినప్పటికీ అటు కూడా ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడంతో భక్తులు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకపోయారు. గంటల కొద్ది వాహనాలు కదలకపోవడంతో అందులో ప్రయాణిస్తున్న భక్తులు ఆకలి, దప్పికతో అలమటించి పోయారు. కాళేశ్వరం వచ్చివెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ సమస్య కారణంగా ఆర్టీసీ బస్సులు, కార్లలోనే గంటల తరబడి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 8 గంటలకు మహదేవపూర్ చేరుకున్న వాహనాలు సాయంత్రం 5 గంటల వరకు కూడా కాళేశ్వరానికి చేరుకోలేకపోవడంతో అనేక అవస్థలు పడ్డారు.

వైభవంగా నవరత్నమాల హారతి

కాళేశ్వర క్షేత్ర త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కరాలను పురస్కరించుకుని 11వ రోజైన ఆదివారం రాత్రి 7.00 గంటల నుంచి 7.45 గంటల వరకు ఏడుగురు కాశీ పండితులు నవరత్నమాల హారతిని వైభవంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక సంగీత నేపథ్యంతో పలు అష్టకాలతో ఓంకార, నాగ, పంచ, సూర్య, చంద్ర, నంది, సింహ, కుంభ, నక్షత్ర హారతులతో కూడిన నవరత్న హారతిని ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయసీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సీఎంవో కార్యదర్శి శ్రీనివాసరాజు హాజరయ్యారు.


హారతినిస్తున్న కాశీ పండితులు


కిక్కిరిసిన కాళేశ్వరం దారి

నల్ల బ్యాడ్జీలతో జూనియర్ లెక్చరర్ల నిరసన

- వార్షిక ఇంక్రిమెంట్‌ను మంజూరు చేయాలని డిమాండ్

జగిత్యాల, మే 25 (ఆంధ్రజ్యోతి): వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని ఆదివారం జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు రెగ్యులరైజ్డ్ జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలతో హాజరై నిరసన తెలిపారు. 2023 మే 3వ తేదీన జీవో నంబరు 16 ద్వారా పలు శాఖలకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేసింది. ఇందులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 426 మంది రెగ్యులరైజ్ అయ్యారు. ఇందులో జగిత్యాల జిల్లాలో 131 మంది అధ్యాపకులు రెగ్యులరైజ్ అయ్యారు. 2024 మే నెలలో ఈ ఉద్యోగులు మొదటి ఏడాది ఇంక్రిమెంట్ పొందారు. 2025 మే నెలలో రెండవ సంవత్సరానికి సంబంధించిన ఇంక్రిమెంట్‌ను పొందవలసి ఉంది. అయితే సంబంధిత ఇంక్రిమెంట్‌ను పొందడానికి మే నెల చివరి వారంలో ట్రెజరీ కార్యాలయాల్లో బిల్లులు సమర్పించాల్సి ఉంటుంది. జిల్లాలోని పలువురు అధ్యాపకులకు సంబంధిత కళాశాల డీడీఓలు, అధికారులు ఇంక్రిమెంట్ బిల్లులు సమర్పించకపోవడం వివాదాస్పదంగా మారింది. రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లోనూ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే కొన్ని జిల్లాలలో ఇంక్రిమెంట్లు చేయడం, మరికొన్ని జిల్లాల్లో చేయకపోవడంతో అధ్యాపకుల్లో గందరగోళం నెలకొన్నది. వరంగల్, నిజామాబాద్, హనుమకొండ, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్‌లు రెండవ ఇంక్రిమెంట్ అందించేందుకు బిల్లులను రూపొందించి డీటీఓల్లో సబ్మిట్ చేశారు. కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాత్రం రెండవ ఇంక్రిమెంట్ లేకుండానే బిల్లులను రూపొందించినట్లు బాధిత అధ్యాపకులు అంటున్నారు.


జగిత్యాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

స్నేహపూర్వక వాతావరణాన్ని దెబ్బ తీయొద్దు
-కొట్టాల తిరుపతిరెడ్డి, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు



ఇంక్రిమెంటు పొందడం ఉద్యోగుల హక్కు. ఏడాది పాటు ఉద్యోగి అందించిన సేవలకు ప్రతిఫలంగా ప్రభుత్వం అందించే ఇంక్రిమెంట్‌ను ఆపడం బాధాకరం. కళాశాలల్లోని సామరస్య వాతావరణాన్ని దెబ్బతీసేందుకు కొద్దిమంది అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ జూనియర్ లెక్చరర్లకు ఇంక్రిమెంట్ అందించాలి.

బోర్డు నిబంధనల మేరకు చర్యలు
-బొప్పరాతి నారాయణ, జగిత్యాల జిల్లా ఇంటర్ విద్యాధికారి

రెగ్యులరైజ్ అయిన జూనియర్ లెక్చరర్లకు ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు ఇంక్రిమెంట్ కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదల, ఇతర కారణాల వల్ల కొంత జాప్యం నెలకొంది. ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటాం. రెగ్యులరైజ్ అయిన అధ్యాపకుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, పోలీస్ ఎంక్వయిరీ పూర్తి చేయాల్సి ఉంది. అధ్యాపకులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.


శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద

- ఎగువ నుంచి 2,315 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల, మే 25 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం స్వల్పంగా వరద నీరు వస్తోంది. ఎస్సారెస్పీలోకి 2,315 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 12.07 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 7.568 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 652 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇందులో కాకతీయ కాలువకు 100 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 321 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది. ఇదిలా ఉండగా 2024 జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 292.350 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా, 287.642 టీఎంసీల నీటిని వివిధ అవసరాల నిమిత్తం వ్యయం చేశారు.

ఏసీటీఓలకు.. అందని గెజిటెడ్ హోదా

- ప్రభుత్వాలు మారినా నెరవేరని కల
- ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నపాలు



కరీంనగర్ టౌన్, మే 25 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పన్నుల శాఖ ఏసీటీఓలకు గెజిటెడ్ హోదా అందని ద్రాక్షలా మారింది. క్షేత్ర స్థాయిలో అమ్మకపు పన్ను (జీఎస్‌టీ) వసూలు చేయడంలో అత్యంత కీలకభూమిక పోషిస్తున్న ఏసీటీఓలు ఒక్క రూపాయి అదనపు భారం లేని గెజిటెడ్ హోదా కోసం ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నారు. 2017లో తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆనాటి ప్రభుత్వానికి ఏసీటీఓల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి గెజిటెడ్ హోదా ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. అదే సమయంలో ఆనాటి టీఆర్‌సీతో పాటు కొంత మంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంఐఎం, సీపీఎం వంటి ప్రతిపక్ష పార్టీలు కూడా ఏసీటీఓలకు గెజిటెడ్ హోదా ఇవ్వాలంటూ ప్రభుత్వానికి సూచించారు. అయితే ఏసీటీఓల న్యాయమైన డిమాండ్‌కు మద్దతు పలుకుతూ గెజిటెడ్ అధికారుల సంఘం కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ద్వారా నియమితులైన ఏసీటీఓలకు గెజిటెడ్ హోదా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇప్పటి వరకు వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారానికి నోచుకోలేదు. గత ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదని కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ సమస్యను పరిష్కరించి గెజిటెడ్ హోదా కల్పించాలని ఏసీటీఓలు కోరుతున్నారు. రాష్ట్రంలో 537మంది ఏసీటీఓలు గెజిటెడ్ హోదా అర్హత కలిగి, నాన్ గెజిటెడ్ ఉద్యోగులగానే సేవలందిస్తున్నారు. కరీంనగర్ డివిజన్‌లో 20 మంది ఏసీటీఓలు పన్నుల వసూళ్ల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కొంత మంది ఇప్పటికే నాన్ గెజిటెడ్ ఉద్యోగులుగానే పదవీ విరమణ పొందారని ఇప్పటికైనా ప్రభుత్వం గెజిటెడ్ హోదా కల్పించాలని ఏసీటీవోలు కోరుతున్నారు.

వెంటనే గెజిటెడ్ హోదా కల్పించాలి
- ముజాహిద్ హుస్సేన్, వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించి గ్రూప్-2 ద్వారా నియమితులైన ఏసీటీఓలకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి. గ్రూప్-2 ద్వారా నియమితులైన వారు ఇతర శాఖల్లో డిప్యూటీ తహశీల్దార్లుగా, సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌లు, మున్సిపల్ కమిషనర్లుగా విధులు నిర్వహిస్తూ గెజిటెడ్ హోదాలో ఉన్నారు. పన్నుల ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచుతున్న ఏసీటీవోలకు మాత్రం గెజిటెడ్ హోదా ఇవ్వడం లేదు.

భక్తజన సంద్రం.. రాజన్న ఆలయం

- ఘనంగా మహాలింగార్చన
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు


భక్తులతో సందడిగా మారిన ఆలయ ప్రాంగణం


రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్నఆలయం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి సుమారు 60వేలమంది భక్తులు తరలి వచ్చినట్లు ఆల యాధికారులు అంచనా వేశారు. శ్రీరాజరాజేశ్వరస్వామివారి దర్శనం కోసం భక్తులు ఉదయాన్నే ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించి కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు.ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీపార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేకపూజలో పాల్గొని తిరిగిప్రయాణమయ్యారు. భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా ఈవోవినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు, సూపరింటెండెంట్‌లు, పీఆర్వో ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయ అర్చకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీస్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, సాయంత్రం ఆలయ అద్దాల మండపంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా ముస్తాబాద్ మండలం రాజక్కపేట గ్రామానికిచెందిన కోమటిరెడ్డి రాజిరెడ్డి సరిత దంపతులు రాజన్న నిత్యాన్నదాన సత్రానికి లక్ష రూపాయలు విరాళంగా ఏఈవో శ్రావణ్ కుమార్‌కు చెక్కును అందజేశారు.

రాజన్న సేవలో సినీ డైరెక్టర్..

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని తెలుగు సినీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ ముద్దం నరేష్‌వర్మ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ఆలయఅర్చకులు ఆశీర్వచనం ఇచ్చి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్, మే 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడిజిల్లాస్థాయి క్రికెట్ లీగ్‌పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అండర్-25 విభాగంలో మొదటిమ్యాచ్‌లను కరీంనగర్, వేములవాడలలో నిర్వహించారు. జిల్లాక్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి. ఆగంరావు, ఎన్.మురళీధర్‌రావు పోటీలను ప్రారంభించారు. మొదటిమ్యాచ్ జిల్లాకేంద్రంలోని సెయింట్‌అల్ఫోన్స్ మైదానంలో నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో పెద్దపల్లి జట్టుపై కరీంనగర్‌టౌన్ విజయం సాధించింది. శాతవాహన యూనివర్సిటీ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో జగిత్యాల జట్టుపై కరీంనగర్‌రూరల్ జట్టు గెలుపొందింది. వేములవాడలో జరిగిన మరో మ్యాచ్‌లో హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గ జట్టు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ జట్టుపై విజయం సాధించింది.


మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న అంపైర్లు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్లతిమ్మాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులతో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. నీడ లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేదకు ఇళ్ల నిర్మించేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణం అందిస్తోందని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, రాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, లింగాగౌడ్, తిరుపతి గౌడ్, మల్లేశం, గోపాల్, రఫీక్, శరవింద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో ఇటీవల మృతి చెందిన నరెడ్ల స్వప్న కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్ ఆదివారం 50 కిలోల బియ్యం వితరణ చేశారు. నిరుపేద కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన స్పందించి అందజేశారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, బాబు, బుచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిరో భారం కాదు.. ధార్యం..

- హెల్మెట్ వాడకంపై కొరవడిన అవగాహన - పాటిస్తేనే ప్రమాదాల నియంత్రణ



ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): చాలా మంది వేల రూపాయల విలువ చేసే కొత్తకొత్త బైకులు కొనుగోలు చేస్తున్నారు. కానీ ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో తమ శిరస్సును కాపాడే హెల్మెట్ ధరించకుండానే దూసుకుపోతున్నారు. మరోవైపు వేల రూపాయల విలువ చేసే లేటెస్ట్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెల్‌ఫోన్లపై ఉన్న శ్రద్ధ హెల్మెట్‌పై లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో నిండు జీవితాలను అర్థంతరంగా ముగిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు దక్కునని చర్చిస్తున్నారే తప్ప ఆచరణలోకి తీసుకురావడం లేరు. రోడ్డు ప్రమాదంలో ఎంతో మంది టూవీలర్ వాహనదారులు తలకు గాయాలపాలై మరణిస్తున్న వారి సంఖ్య ఎల్లారెడ్డిపేట మండలంలో అధికంగానే ఉన్నారు. పోలీసులు మాత్రం రోడ్డు భద్రత వారోత్సవాల సమయంలో హడావిడి చేసి వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. దాంతో వాహనదారులు పట్టించుకోకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు దృష్టి సారించి వాహనదారులకు అవగాహన కల్పిస్తే ప్రమాదాలను కొంత మేరకు నివారించవచ్చు.

ఇటీవల జరిగిన ప్రమాదాలు

ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకుండా టూవీలర్లను నడిపి 30 మంది తీవ్ర గాయాల పాలు కాగా ఆరుగురు మృతి చెందారు. ఉదాహరణకు కొన్ని ఘటనలు.. హరిదాస్‌నగర్ గ్రామ శివారులో స్కూటీని ఆటో ఢీకొట్టిన సంఘటనలో నారాయణపూర్‌కు చెందిన ఇద్దరు యువకులు అవేజ్, అఫ్రోజ్‌లు మృతి చెందగా ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. పదిర గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు తన్నీరు మహేశ్‌బాబు, మధులు అక్కడికక్కడే మృతి చెందారు. రాచర్లగొల్లపల్లి బస్టాండు ప్రాంతంలో రోడ్డు దాటుతున్న బాకురుపల్లికి చెందిన వృద్ధుడు రమావత్ బాల్యను వాహనం ఢీకొనడం వల్ల తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంకటాపూర్ శివారులో మతిస్థిమితం లేని మహిళలను స్కూటీ ఢీకొట్టడంతో గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం..

- లక్ష్మణ్, ప్రొబేషనరీ ఎస్ఐ, ఎల్లారెడ్డిపేట



నిత్యం వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నాం. ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. వాహనాలను అతివేగంతో నడపకూడదని సూచిస్తున్నాం. వాహనదారులు తమ కుటుంబ సభ్యులు ఉన్నారని గుర్తించుకుని వాహనాలను నడపాలి. మద్యం మత్తులో దూసుకుపోయి ప్రమాదాలకు గురై మరణిస్తే ఆ కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోతాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం పదిర, రాచర్లగొల్లపల్లి గ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం వేర్వేరుగా అందజేశారు. పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, బుచ్చాగౌడ్, బాబు, రామచంద్రం, వెంకటేశ్, ఎల్లయ్య, బాల్‌రెడ్డి, రవీందర్, దేవేందర్, ప్రతాపరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవి, సురేశ్, రమేశ్, దేవయ్య, రవీందర్, ప్రకాశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలను పెంచుకోవాలి

ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు కాలానుగుణంగా విద్యా ప్రమాణాలను పెంచుకున్నప్పుడే విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందించవచ్చని ఎంపీవో కృష్ణహరి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులుగా కొనసాగిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. బోధనసామర్థ్యాలు, ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాటు పడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషిచేయాలన్నారు. జిల్లాలో మండలాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కలిసికట్టుగా పని చేయాలని ఎంఈవో కృష్ణహరి అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మనోహరాచారి, ఎంఆర్పీలు ప్రశాంత్‌కుమార్, శ్రీకాంత్, పూర్ణచందర్, తిరుపతి, భూమయ్య, రమేశ్, ప్రవీణ్, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ మాల సంఘం కార్యవర్గం

కోనరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలం సుద్దాల అంబేడ్కర్ మాల సంఘం కార్యవర్గం ఎన్నిక ఆదివారం అంబేడ్కర్ భవనంలో జరిగింది. అధ్యక్షునిగా మాసం జనార్ధన్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కాయితి కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా మాసం దేవనంది, మీరెడ్డి సంజీవ్, రమేష్, కొంపెల్లి లింగయ్య ఉన్నారు.

పోచమ్మ తల్లికి మకర తోరణం..

ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో అమ్మ వారికి స్థానికుడు విఠల్ కుటుంబ సభ్యులు రాజశేఖర్, కుమార్‌లు ఆదివారం మకర తోరణం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లంగా చూడాలని వేడుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రుద్రంగిలో సమావేశమైన పూర్వ విద్యార్థులు



సనుగులలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రుద్రంగి, మే 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆనాటి ఉపాధ్యాయుల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న నాటి మధుర స్మృతులను మిత్రులు, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

చందుర్తి, మే 25 (ఆంధ్రజ్యోతి) : చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను వేసుకున్నారు. అప్పటి బాల్య స్నేహితులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఎక్కడెక్కడో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు తుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, రాజేందర్, రామకృష్ణ, నాగభూషణం, లక్ష్మణ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభం కాని కాలువ పనులు



నిమ్మపల్లి ప్రాజెక్టులో నీరు నింపేందుకు ఏర్పాటు చేసిన పంపు హౌస్

కోనరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : మల్కపేట రిజర్వాయర్ నుంచి నిమ్మపల్లి ప్రాజెక్టు నింపేందుకు ఏర్పాటు చేసిన ఎడమ కాలువ పనులు ప్రారంభం కావడంలేదు. దీంతో నిమ్మపల్లి ప్రాజెక్టు నింపడానికి ఏర్పాటుచేసిన పంపు హౌస్ నిరుపయోగంగా మారింది. కాళేశ్వరం 9వ ప్యాకేజ్ ఎత్తిపోతల పథకంలో భాగంగా సుమారు 570 కోట్లతో మల్కపేట రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిచేశారు. ఈ మల్కపేట రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 3 టీఎంసీలు. ఈ మధ్యనే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుడి కాలువ పనులు పూర్తి చేసి మధ్య మానేరు నుంచి మల్కపేట రిజర్వాయర్ పంపుహౌస్ ద్వారా నీరు నింపారు. నింపిన నీరును సుమారు 10 గ్రామాల చెరువులు నింపేందుకు విడుదల చేశారు. కానీ మల్కపేట రిజర్వాయర్ నుంచి నిమ్మపల్లి ప్రాజెక్టు నింపేందుకు 160కోట్ల రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కానీ ఈ ఎడమ కాలువ పనులు చేపట్టకపోవడంతో నిమ్మపల్లి ప్రాజెక్టు నింపేందుకు ఏర్పాటుచేసిన పంపుహౌస్ నిరుపయోగంగా మారింది. నిమ్మపల్లి ప్రాజెక్టు నింపేందుకు సుమారు 7 కిలోమీటర్లు మల్కపేట రిజర్వాయర్ నుంచి పనులు జరగాల్సి ఉంది. ఇందుకోసం 75 ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉంది. 45ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ భూ సేకరణ పూర్తయితే ఎడమ కాల పనులు అధికారులు ప్రారంభించనున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ స్పందించి మిగతా 45 ఎకరాల భూమి పూర్తి చేసి ఎడమ కాలువ పనులు చేపట్టి నిమ్మపల్లి ప్రాజెక్టులో నీరు నింపితే వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ఎడమ కాలువ పనులు చేపట్టాలి..

- నీరటి రవి, సుద్దాల



మల్కపేట రిజర్వాయర్ ఎడమ కాలువ పనులు చేపట్టాలి. కుడి కాలువ పనులు చేపట్టి పూర్తి చేయడంతో 10 గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందుతుంది. ఎడమ కాలువ పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలి.

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

ఇల్లంతకుంట, మే 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని వైశ్యభవనంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు గ్రామశాఖ అధ్యక్షుల ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ, ఎన్నిక ఉంటుందన్నారు. అన్ని గ్రామాల నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా గ్రామశాఖ అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా పోటీ నెలకొంది. పదవిని చేజిక్కించుకోవడం ప్రయత్నాలు ముమ్మరంగా చేసుకుంటున్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

ఎల్లారెడ్డిపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య కుమారుడు ప్రవీణ్ వివాహం సౌమ్యతో ఇటీవల జరిగింది. ఆదివారం నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, మల్లేశం, బుచ్చాగౌడ్, బాబు, మల్లారెడ్డి, రామచంద్రం, బాల్‌రెడ్డి, రవీందర్, వెంకటేశ్, శ్రీనివాస్, నాగరాజు, రాజు, పద్మారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాలువలు ఇలా.. నీరు పారేదెలా?

- పేరుకుపోయిన పూడిక..
- ఆందోళనలో రైతులు



సిరిసిల్ల పెద్దూర్ శివారులో మట్టితో నిండిపోయిన కాలువ

సిరిసిల్ల రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి) : గోలుసుకట్టు కాలువలు మట్టితో నిండిపోయి వరద నీరు వ్యవసాయ పంటల్లోకి చేరి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొన్నా నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆందోళనలు చెందుతున్నారు. గ్రామాల శివారులో ఉన్న చెరువులు, కుంటలు నీటితో నిండిన తరువాత ఎక్కువ ఉన్న నీటిని మరో చెరువులోకి పోయేందుకు నిజాం కాలంలో గొలుసుకట్టు కాలువలను నిర్మించారు. అయితే ఆ చెరువులకు నిర్మించిన కాలువలను నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పూడికమట్టితో నిండిపోయి వర్షా కాలంలో అధిక వర్షాలు కురిసినప్పుడల్లా వరద నీరు వ్యవసాయ పొలాల్లోకి చేరుతోంది. దీంతో సాగుచేసిన పంటలు చెడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ గ్రామ శివారులో ఉన్న భవన్‌కుంట చెరువు మత్తడి నుంచి మైసమ్మ చెరువులోకి వరద నీరు పోయేందుకు నిర్మించిన కాలువ మట్టితో నిండిపోవడంతో వర్షాలు కురిసినప్పుడల్లా వరద నీరు వ్యవసాయ పంటపొలాల్లోకి చేరుతుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మట్టితో నిండిపోయిన కాలువను తవ్వించాలని రైతులు నీటిపారుదల శాఖ అధికారులకు ప్రతి వర్షాకాలంలో ఫిర్యాదులు చేయగా పరిశీలించి పోవడమే తప్ప పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రానున్న వర్షాకాలం నాటికైనా మట్టితో నిండిపోయిన కాలువను మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

మట్టితో నిండిన కాలువను మరమ్మతులు చేయాలి..

- ఉలిసె తిరుపతి, రైతు, పెద్దూర్



పెద్దూర్ శివారులోని భవాన్‌కుంట చెరువు మత్తడి నుంచి మైసమ్మ చెరువులోకి నిర్మించిన కాలువ మట్టితో నిండిపోవడంతో వర్షాలు కురిసిన ప్రతిసారీ చెరువు నిండివచ్చే నీరు మా పంటల పొలాలలో నిండిపోతోంది. దీంతో పంటలను ప్రతి వర్షా కాలంలో నష్టపోవాల్సిన పరిస్థితి. కాలువను శుభ్రం చేయాలని ప్రతిసారీ నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు..

- సలేంద్రి వేణుగోపాల్‌యాదవ్, రైతు, పెద్దూర్



పెద్దూర్ శివారులో ఉన్న భవన్‌కుంట చెరువు నుంచి మైసమ్మ చెరువులోకి వరద నీరు పోయేందుకు నిర్మించిన కాలువ మట్టితో నిండిపోతోంది. వర్షాలు కురిసిన ప్రతి సారీ వర్షం నీరు పొలాల్లోకి చేరుతోంది. దీంతో పంటలు దెబ్బతింటున్నాయి. ఈ విషయం నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. కలెక్టర్ స్పందించి మట్టితో నిండిపోయిన కాలువను పరిశీలించి మరమ్మతులు చేయించాలి.

పెంటి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మోక్షమెప్పుడు?



తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన పెంటివాగు లోలెవెల్ బ్రిడ్జి

కోనరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల-నిజామాబాద్ జిల్లాలను కలిపే ప్రధానరహదారిలో ఉండే పెంటి వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నుంచి నిమ్మపల్లి, సిరికొండ నిజామాబాద్ జిల్లా వరకు వెళ్లే ప్రధాన రహదారి కోనరావుపేట-నిమ్మపల్లి మధ్యలో ఉన్న పెంటివాగు లోలెవెల్ బ్రిడ్జి కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించడంతో వరద తాకిడికి కొట్టుకుపోయింది. అప్పటి నుంచి గత ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతులు చేపడుతూ వదిలేయడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరద తాకిడికి మొరం కొట్టుకపోవడంతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కొండాపూర్, వెంకట్రావుపేట గ్రామాల మధ్య ఉన్న పెంటివాగుపై బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి పూర్తి దశకు చేరుకుంది. కాగా నిమ్మపల్లి-కోనరావుపేట మధ్యలో ఉన్న ఈ పెంటి వాగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో ఈ సంవత్సరం కూడా వర్షాకాలం ఇబ్బందులు తప్పవని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు జిల్లాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి మండల వాసులు తీసుకపోవడంతో ఈ సమస్యపై స్పందించిన ప్రభుత్వ విప్ వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడంతో ఆర్టీసీ బస్సు, వాహనాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. కానీ తాత్కాలిక మరమ్మతుల వల్ల ఇబ్బందులు తప్పడం లేదని, శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మొలకెత్తిన ధాన్యం.. ఆందోళనలో రైతులు



కోనరావుపేటలో మొలకెత్తిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు వెంకటరెడ్డి

కోనరావుపేట, మే 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచి మొలకెత్తడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈసంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటవెంటనే కొనుగోలు చేసినప్పటికీ అకాల వర్షాలు ఐదు రోజులుగా కురుస్తుండడంతో ధాన్యం తడిసి మొలకెత్తింది. కొన్నిగ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసినప్పటికీ కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిమ్మపల్లి, వెంకట్రావుపేట గ్రామాల్లో ఇంకా పూర్తి కాకపోవడంతో ధాన్యం తడిసింది. దీంతో రైతులు ఇబ్బందులుపడక తప్పడం లేదు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ అధికారులు వేగవంతం చేశారు. కానీ ఎప్పుడు లేనివిధంగా వర్షాలు గత ఐదు రోజులుగా కురుస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో ప్రొటోకాల్ వివాదం

- ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో లేదంటూ ఆక్షేపణ - అడ్డుకునేందుకు యత్నించిన బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

సిరిసిల్ల రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ పేరుతో ఇళ్ల నిర్మాణాలను చేపట్టుకునేందుకు లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి నిర్మాణాల పట్టాలను అందించే కార్యక్రమాల్లో జిల్లా అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంతో కలకలం రేపుతోంది. సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ఫొటో లేకపోవడంతో పాటు ఆహ్వానించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం మున్సిపల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరుకాగా ఆ వేదిక మీద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ఫొటో లేకపోవడంతో సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధుతోపాటు బీఆర్ఎస్ యూత్ నాయకులు సిలివేరి చిరంజీవి, బండి జగన్‌లతో పాటు మరికొందరు ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు తరలివచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు జూనియర్ కళాశాల మైదానం వెళ్లే రహదారిపైనే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాట్ల మధు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటోను ఎందుకు పెట్టలేదని అడిగేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. అధికారులు పార్టీ కండువా లేకుండానే అధికార పార్టీకి కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేఫొటోను ప్రతి కార్యక్రమంలో పెట్టి ప్రొటోకాల్‌ను పాటించాలని లేకుంటే కార్యక్రమాలను అడ్డుకుంటామని అన్నారు.